క్లుప్తంగా

117 మంది హాజరు

నందిగామ: డివిజన్ పరిధిలో ఖాళీగా ఉన్న 28 రేషన్‌షాపులకు డీలర్ల నియామకానికి పట్టణంలోని కెవిఆర్ కళాశాలలో బుధవారం రాతపరీక్ష నిర్వహించారు. మొత్తం 117మంది అభ్యర్థులు హాజరయ్యారు. రాత పరీక్షను ఆర్‌డీవో పి.సాయిబాబు పర్యవేక్షించారు.

రైతులకు అవగాహన

గరికపాడు(జగ్గయ్యపేట):రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటించాలని కేవీకె ప్రోగ్రాం కోఆర్డినేటర్ శివప్రసాద్ సూచించారు. గరికపాడులోని కృషి విజ్ఞానకేంద్రం(కేవీకే) పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కార్యక్రమంలో భాగంగా రైతులకు వ్యవసాయంలో ఆధునిక పద్ధతులపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. శివప్రసాద్ మాట్లాడుతూ శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు తీసుకోవాలని రైతులకు సూచించారు.

ప్రతిభ చూపిన పేట విద్యార్థి



జగ్గయ్యపేట అర్బన్: వైజాగ్‌లో నిర్వహించిన స్టేట్ లెవెల్ అండర్-17 విభాగం బ్యాడ్మింటన్ పోటీల్లో స్థానిక వాగ్దేవి జూనియర్ కళాశాలకు చెందిన నటరాజ్ రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం సాధించాడు. కళాశాలలో బుధవారం జరిగిన ఓ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి.సురేష్, కరస్పాండెంట్ బి.సరిత, అధ్యాపకులు కలసి నటరాజ్‌ను అభినందించారు.

దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

నందిగామ: పట్టణ పరిధిలో దోమల నివారణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జయరాం తెలిపారు. పట్టణంలోని 14వ వార్డులో జరుగుతున్న పారిశుధ్య పనులను బుధవారం ఆయన పరిశీలించారు. దోమల నివారణ చేపట్టాల్సిన చర్యలపై సిబ్బందికి సూచనలు చేశారు.

దాసు మృతి తీరనిలోటు



కంచికచర్ల : స్థానిక అంబేద్కర్‌నగర్‌కు చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు, సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చీఫ్ సెక్యూరిటీ అధికారి అమర్లపూడి జోషి సోదరుడు అమర్లపూడి దాసు(56) బుధవారం గుండెపోటుతో మృతి చెందారు. దాసు మృతదేహాన్ని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహనరావు, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్ సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబసభ్యులను పరామర్శించి, వారికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. దాసు కుటుంబసభ్యులను పరామర్శించిన వారిలో సర్పంచి వేల్పుల సునీత, ఎంపీపీ షేక్ మలక్ బషీర్, కంచికచర్ల, వీరులపాడు జడ్పీటీసీ సభ్యులు వేల్పుల ప్రశాంతి, అమర్లపూడి కీర్తి సౌజన్య, నన్నపనేని నరసింహారావు, వేమా సురేష్‌బాబు, అమర్లపూడి యోహాన్, వేల్పుల శ్రీనివాసరావు, మేడిద బాబూరావు తదితరులు ఉన్నారు.

జగనన్న చెప్పాడంటే..చేస్తాడంతే



బండిపాలెంలో డిస్‌ప్లే బోర్డును ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



వెల్లంకిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మొండితోక జగన్‌మోహనరావు



తోటరావులపాడులో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ అరుణ్‌కుమార్

బండిపాలెం(జగ్గయ్యపేట): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్ల పాలనలో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను పేర్కొన్నారు. మండలంలోని బండిపాలెంలో సచివాలయం వద్ద 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని బుధవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా సామినేని ఉదయభాను మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలలో 99శాతం మేర నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రభుత్వ పాలనను మరింత సులభతరం చేశారన్నారు. గత ప్రభుత్వంలో ఏ సంక్షేమ పథకం పొందాలన్నా ప్రజలు ఇబ్బందులు పడేవారని, కానీ నేడు సచివాలయ వ్యవస్థ ద్వారా అర్హులను గుర్తించి ఇంటి వద్దనే పథకాలు అందిస్తున్నారని గుర్తుచేశారు. అనంతరం సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలతో కూడిన డిస్‌ప్లే బోర్డు, ప్రధాన సెంటరులో ఏర్పాటు చేసిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామ కన్వీనర్ కాసరగడ్డ కిరణ్, పీఏసీఎస్ చైర్మన్ కాసరగడ్డ రామారావు, మండల కన్వీనర్ మండవ శ్రీనివాస్‌గౌడ్, సయ్యద్ షాఉద్దీన్, నాయకులు మైలా రామకృష్ణ, సీతమ్మ, బండి రంజిత్, బ్రహ్మయ్య, మధు, సుధీర్, బజారు సాయి, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వెల్లంకిలో..

వీరులపాడు: నాలుగున్నరేళ్ల పాలనలో మా నమ్మకం నువ్వే జగన్ అనేంతగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేరు తెచ్చుకున్నారని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు కొనియాడారు. మండలంలోని వెల్లంకి గ్రామంలో బుధవారం రాత్రి 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల వివరాల డిస్‌ప్లే బోర్డును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జగన్‌మోహనరావు మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి వివక్షకు తావు లేకుండా పారదర్శక పాలన అందిస్తున్నారన్నారు. ముఖ్యంగా గత ప్రభుత్వాలకు భిన్నంగా పాలన సాగించడమే కాకుండా అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని కొనియాడారు. ప్రజా సంకల్ప పాదయాత్ర, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలో 99 శాతం మేర హామీలను అమలు చేసిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ముఖ్యమంత్రి సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నామని సమస్య చెప్పగానే తక్షణమే స్పందించే ముఖ్యమంత్రి ఉండటం మన అదృష్టమన్నారు. అభివృద్ధిని స్వాగతించాల్సిన ప్రతిపక్షాలు అడుగడుగునా అభివృద్ధిని అడ్డుకుంటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు మంచి చేస్తున్న ప్రభుత్వానికి అండగా ఉండి మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోటేరు లక్ష్మి, మండల పార్టీ కన్వీనర్ ఆవుల రమేష్‌బాబు, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్‌బేగం, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ భాస్కరరావు, మాజీ వైస్‌చైర్మన్ ఎస్. విశ్వనాథం, గ్రామసర్పంచి షేక్ హుస్సేన్‌బీ, ఎంపీటీసీ సభ్యురాలు వేమిరెడ్డి కోటేశ్వరి, నాయకులు పాపిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, ఎంపీడీవో అరుంధతీదేవి, శీలం భాస్కరరెడ్డి పాల్గొన్నారు.

నందిగామలో..

నందిగామ టౌన్: నందిగామ పట్టణంలోని ఐదు, ఆరు వార్డుల్లో బుధవారం రాత్రి 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత ఆయా వార్డుల సచివాలయంలో ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల వివరాలతో కూడిన డిస్‌ప్లే బోర్డును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగన్‌మోహనరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీలు సంతోషంగా ఆత్మగౌరవంతో జీవిస్తున్నారని వివరించారు. నా ఎస్సీ..నా బీసీ..నా ఎస్టీ అంటూ వారిని అక్కున చేర్చుకుని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డేనని పేర్కొన్నారు. ముఖ్యంగా జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్ల పాలనలో కోటికి పైగా కుటుంబాలకు రూ. 2.5లక్షల కోట్ల మేర లబ్ధి చేకూరిందన్నారు. మూడు దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని నందిగామను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నట్లు చెప్పారు. అందులోభాగంగానే సీఎం రోడ్డును విస్తరించి అభివృద్ధి చేశామని, మిగిలిన రోడ్ల విస్తరణ అభివృద్ధి పనులను సైతం వేగవంతం చేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా 100 పడకల ఆస్పత్రి, కేంద్రీయ విద్యాలయం, ఆర్డీవో కార్యాలయం, తదితర కార్యాలయాలు మంజూరయ్యాయని తెలిపారు. పట్టణాన్ని గత ప్రభుత్వాలకు భిన్నంగా అభివృద్ధి చేసి చూపుతున్నామని, ఈ విషయాన్ని గుర్తించి ప్రజలు అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు పాకాలపాటి కిరణ్, ఓర్సు లక్ష్మి, ఏఎంసీ చైర్మన్ మహ్మద్ మస్తాన్, వైస్ చైర్మన్ నల్లమల్లి మురళి, కౌన్సిల్ సభ్యుడు షేక్ యాకుబ్ అలీ, వార్డు కన్వీనర్ ఎండీ అమీన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ కన్వీనర్ దొంతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, నాయకులు షేక్ ఖాలిక్, ఓర్సు జ్వాలా, కోలేటి సుబ్బారావు, మున్సిపల్ కమీషనర్ జయరాం, ఏఈ ఫణి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట పట్టణంలో..

జగ్గయ్యపేట అర్బన్: రాష్ట్రంలో ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను పటిష్టంగా అమలుచేస్తున్నారని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ యువజన నాయకుడు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. పట్టణంలోని మూడో సచివాలయం పరిధిలోని శ్రీరేణుకాపరమేశ్వరి ఆలయ వద్ద బుధవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా సచివాలయ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులు, అమలుచేసిన సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలతో కూడిన డిస్‌ప్లే బోర్డును మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మున్సిపల్ వైస్ చైర్మన్లు తుమ్మల ప్రభాకర్, షేక్ హఫీజున్నీసా ఫిరోజ్, పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆకుల శ్రీకాంత్, పట్టణ సచివాలయాల కన్వీనర్ తుమ్మేపల్లి నరేంద్రతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ప్రధాన కూడలిలో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ నాలుగున్నరేళ్ల సీఎం జగన్ మోహన్‌రెడ్డి పాలనలో మూడో సచివాలయం పరిధిలోని ప్రజలకు రూ.17 కోట్ల మేర లబ్ధి చేకూరిందని వివరించారు. విశ్వసనీయతకు మారుపేరుగా నిలిచిన జగనన్న ఇచ్చిన హామీలను 99శాతం అమలు చేశారన్నారు. సచివాలయాల పరిధిలో అభివృద్ధి, సంక్షేమానికి ఎంత ఖర్చు చేశామో బోర్డు పెట్టి మరీ చెప్పే దమ్మున్న ముఖ్యమంత్రి దేశ చరిత్రలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని కొనియాడారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు తన్నీరు నాగమణి నాగేంద్ర, వట్టెం మనోహర్, కోఆప్షన్ సభ్యుడు ఖాదర్‌బాబు, పార్టీ ఎస్టీ, కార్మిక, మహిళా విభాగాల అధ్యక్షులు బద్దూనాయక్, గోగుల వెంకన్న, మునిని రాజ్యలక్ష్మి, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మునిహేరా, స్థానిక నాయకులు వేముల విజయ్, తాళ్లూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఇంటింటికీ నమ్మకం జగనన్న..

కంచికచర్ల : అన్ని వర్గాల ప్రజలకు మంచిచేసే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రానున్న 2024ఎన్నికల్లో కూడా గెలవాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు పేర్కొన్నారు. మండలంలోని గనిఆత్కూరులో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం బుధవారం రాత్రి జరిగింది. ముందుగా ప్రజా ప్రతినిధులు, నాయకులు, పార్టీ కార్యకర్తలు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేసిన మేలును గురించి వివరించారు. సంక్షేమ పథకాలతో గ్రామస్తులకు చేకూరిన లబ్ధిని వివరించారు. ఆయా సచివాలయాల పరిధిలో వైఎస్ జగన్ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలు, అభివృద్ధి పనులతో కూడిన డిస్‌ప్లే బోర్డులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగన్‌మోహనరావు మాట్లాడుతూ టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మోసపూరితమైన పనులకు టీడీపీ నాయకులు కేరాఫ్ అడ్రస్‌గా మారారని విమర్శించారు. అర్హతే ప్రామాణికంగా అందరికీ ప్రభుత్వ పథకాలను అందిస్తున్న ఏకైక సీఎం జగన్‌మోహనరెడ్డి మాత్రమేనన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు పాటిబండ్ల హరిజగన్నాధరావు, ఎంపీపీ షేక్ మలక్‌బషీర్, జడ్పీటీసీ సభ్యులు వేల్పుల ప్రశాంతి, వైస్ ఎంపీపీ బండి మల్లికార్జునరావు, మండల పార్టీ కన్వీనర్ నన్నపనేని నరసింహారావు, నాయకులు చింతా రవీంద్రనాథ్, మార్త శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

గోపినేనిపాలెంవాసులకు రూ.5కోట్ల లబ్ధి..

గోపినేనిపాలెం(వత్సవాయి): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఇప్పటివరకు వత్సవాయి మండలంలోని గోపినేనివారిపాలెంవాసులకు రూ.5కోట్ల మేర లబ్ధి చేకూరిందని కేడీసీసీబీ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు తెలిపారు. గోపినేనిపాలెంలో వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. వైఎస్సార్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో గతంలో ఎన్నడూలేని విధంగా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకే సంక్షేమ పథకాల నగదును జమచేస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. గోపినేనివారిపాలేనికి రూ.5కోట్ల మేర లబ్ధిచేకూరడం గ్రామచరిత్రలో ఇప్పటివరకు ఏ ప్రభుత్వ హయాంలోనూ జరగలేదని గుర్తుచేశారు. ఇటువంటి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అందరూ అండగా నిలవాలని గ్రామస్తులను కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ బాణావతు శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు హుస్సేనీ, సొసైటీ అధ్యక్షులు కట్టా శ్రీను, పార్టీ నాయకులు కామినేని రాంబాబు, కోమటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



బండిపాలెంలో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, నాయకులు



గనిఆత్కూరులో డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ జగన్‌మోహనరావు



పేటలో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న సామినేని వెంకటకృష్ణ ప్రసాద్, నాయకులు

విప్లవాత్మక పాలన

ఎమ్మెల్సీ అరుణ్‌కుమార్

నందిగామ టౌన్ : చరిత్ర ఎరుగని విప్లవాత్మక పాలన అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతోందని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్ పేర్కొన్నారు. నందిగామ మండలంలోని పల్లగిరి, చందర్లపాడు మండలం తోటరావులపాడు గ్రామాల్లో బుధవారం రాత్రి 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని సచివాలయాలలో ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలతో కూడిన డిస్‌ప్లే బోర్డులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ అరుణ్‌కుమార్ మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంకల్ప పాదయాత్రతో ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడంతోపాటు అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే ప్రజాసమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేస్తూ సంక్షేమ పథకాలు అందించి అండగా నిలిచారన్నారు. ప్రపంచ దేశాలను వణికించిన కరోనా మహమ్మారిని సైతం సమర్థవంతంగా ఎదుర్కొన్న ఏకైక ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి నిలిచారన్నారు. కరోనా కారణంగా ఆర్థిక ఇబ్బందులు తలెత్తినా సంక్షేమ పథకాల అమలులో మాత్రం వెనుకంజ వేయలేదని కొనియాడారు. ముఖ్యంగా మహిళా సంక్షేమం, భద్రతకు పెద్ద పీట వేస్తూ ప్రతి సంక్షేమ పథకంలోనూ మహిళలను భాగస్వాములను చేస్తున్నారని చెప్పారు. గత ప్రభుత్వ పనితీరును ప్రస్తుత ప్రభుత్వ పనితీరును బేరీజు వేసుకుని సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి మరోసారి అండగా నిలవాలని ప్రజలను కోరారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన వైఎస్సార్ సీపీ జెండాలను ఎమ్మెల్సీ ఆవిష్కరించారు. సర్పంచ్‌లు చాగంటి రవికిరణ్‌రెడ్డి, ములకలపల్లి లక్ష్మి, నాయకులు చిలుకూరి బుచ్చిరెడ్డి, ములకలపల్లి కృష్ణమోహన్, నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

కంచికచర్ల : గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుని స్థానిక శాఖా గ్రంథాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన పుస్తకప్రదర్శనను కంచికచర్ల తహశీల్దార్ పబ్బారి శంకరబాబు ప్రారంభించారు. శాఖా గ్రంథాలయ అధికారి అల్లూరు రామచంద్రుడు, మాజీ గ్రంథపాలకుడు రంగిశెట్టి రంగారావు, జిల్లి కారల్‌మార్క్స్, ఎం.కనకారావు, బీడీసీలు శ్రీనివాసరావు, పేరయ్య, వరలక్ష్మి, నాగరాణి, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

నందిగామలో..

నందిగామ: పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. విద్యార్థులకు పాటల పోటీలు నిర్వహించారు. గ్రంథాలయ అధికారి షేక్ మస్తాన్‌వలి పర్యవేక్షించారు.

వత్సవాయి మండలంలో..

వత్సవాయి : జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని వత్సవాయిలో గ్రేడ్-3 శాఖా గ్రంథాలయంలో బుధవారం పుస్తక ప్రదర్శన నిర్వహించారు. వక్తలు మాట్లాడుతూ పుస్తక పఠనంతో కలిగే ప్రయోజనాలను వివరించారు.




పుస్తక ప్రదర్శనను ప్రారంభిస్తున్న కంచికచర్ల తహశీల్దార్ పబ్బారి శంకరబాబు

ప్రభాకర్, ఉప్పుగండ్ల రామారావు, ఏలూరు శ్రీనివాసరావు, గడుపూడి వీరభద్రం, వడ్లమూడి కృష్ణ, తోటకూర సూరయ్య పాల్గొన్నారు

పెనుగంచిప్రోలులో...

మండలంలోని కొణకంచి గ్రంథాలయంలో వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు అంశాలపై పోటీలను నిర్వహించారు. ఆయుర్వేద వైద్యాధికారి కె.వాణి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. గ్రంథాలయాల విశిష్టతను వివరించారు. విద్యార్థులంతా గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు



అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న అయ్యప్పలు

నందిగామ: పట్టణంలోని రామలింగేశ్వరనగర్‌లో గల అయ్యప్పస్వామి ఆలయంలో కార్తీక మాసం మొదటి బుధవారం నేపథ్యంలో స్వామివారికి విశేష పూజలు చేశారు. వేకువజామునే స్వామివారికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం సమయంలో ఆలయం వద్దనున్న 18మెట్ల ఏకశిలకు కేరళ సంప్రదాయ పద్ధతిలో మహా పడిపూజ కార్యక్రమాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. పెద్దసంఖ్యలో అయ్యప్ప మాలధారులు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు.

నిత్యాన్నదానం ప్రారంభం..

అయ్యప్ప ఆలయంలో అయ్యప్ప మాలధారులకు ఏటా నిర్వహించే నిత్యాన్నదాన కార్యక్రమం బుధవారం ప్రారంభమైంది. వచ్చే ఏడాది జనవరి 14వ తేదీ వరకు నిత్యాన్నదానం చేస్తామని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

అనిగండ్లపాడు(వత్సవాయి) : మండలంలోని అనిగండ్లపాడులో రూ.20 లక్షలతో చేపట్టిన సిమెంట్‌రోడ్డు నిర్మాణ పనులకు సర్పంచ్ బి.జ్యోతిబ్రహ్మం బుధవారం శంకుస్థాపన చేశారు. అనంతరం సర్పంచి జ్యోతిబ్రహ్మం మాట్లాడుతూ సిమెంట్‌రోడ్డు నిర్మాణ ఆవశ్యకతను ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభానుకు వివరించగా వెంటనే ఆయన స్పందించి రూ.20లక్షలు మంజూరు చేయించినట్లు చెప్పారు. సొసైటీ అధ్యక్షులు పిడికిటి కోటేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు గంగూరి ప్రసాద్, ఉప సర్పంచ్ పిడికిటి వాణి, కొత్తపల్లి పెంటయ్య, పాలడ్డి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట అభివృద్ధికి కృషి

జగ్గయ్యపేట అర్బన్: పేట పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తెలిపారు. స్థానిక 10వవార్డులో నిర్మాణంలో ఉన్న సిమెంటు రోడ్డును చైర్మన్ రాఘవేంద్ర బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్డు వసతి లేకపోవడంతో ప్రజలు ఇబ్బందిపడుతుండటంపై వార్డు నాయకుడు ఆవాల భవానీప్రసాద్ సమస్యను తెలియజేయడంతో మున్సిపాలిటీ సాధారణ నిధులు రూ.6.5లక్షలతో ఈ రోడ్డు నిర్మాణ పనులను చేపట్టినట్లు తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కౌన్సిలర్ వట్టెం మనోహర్, వైఎస్సార్ సీపీ పట్టణ యూత్ అధ్యక్షుడు ఆవాల భవానీప్రసాద్, మున్సిపల్ డీఈ, ఏఈలు శివకోటేశ్వరరావు, హనుమంతరావు పాల్గొన్నారు.

నేడు పల్లెకు పోదాం కార్యక్రమం

నందిగామ: పట్టణంలోని 7వ సచివాలయ పరిధిలో గురువారం పల్లెకు పోదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జయరాం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సచివాలయంలో మధ్యాహ్నం మూడు గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్ హాజరుకానున్నట్లు వివరించారు.

భక్తులతో శివాలయాలు కిటకిట

వత్సవాయి : కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని మండలంలోని శివాలయాలు బుధవారం భక్తులతో కిటకిటలాడాయి. వేకువజామునే ఆలయాలకు చేరుకున్న భక్తులు స్వామివార్లను దర్శించుకుని పూజలు చేశారు. మక్కపేటలోని ద్వాదశ జ్యోతిర్లింగ అయ్యప్పస్వామి ఆలయం, కాశీవిశ్వేశ్వరస్వామి, రామలింగేశ్వరస్వామి, లింగాలలోని ఉమామహేశ్వరస్వామి, వత్సవాయి, దబ్బాకుపల్లి, పోలంపల్లి, భీమవరం, మంగొల్లు, కంభంపాడు గ్రామాల్లోని శివాలయాలను పెద్దసంఖ్యలో భక్తులు దర్శించుకుని పూజలు చేశారు.